తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## లాస్యనందిత మృతిపై విచారణ జరపాలి: బండి

హైదరాబాద్,ఫిబ్రవరి23:కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు. యువ మహిళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు. ఎమ్మెల్యే లాస్య మరణం రోడ్డు ప్రమాదం వల్లనే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని వెల్లడించారు.



## సిద్ధిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

### పలువురు ఐఎఎస్‌లకు స్థానచలనం

**హైదరాబాద్,ఫిబ్రవరి23:** తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్ధిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ అయ్యారు. ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. సిద్ధిపేట కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజ రామయ్యర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్ధిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సిద్ధిపేట నూతన కలెక్టర్ గా

మిగతా 2లో..

## మల్లు రవి సంచలన నిర్ణయం

### ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధికి రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి23: టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక

మిగతా 2లో..

## సీటు బెల్టుల ధరించకపోవడం వల్లనే ప్రమాదం

### గతంలో అనేకులు ఇలాగే ప్రమాదానికి గురి

**హైదరాబాద్,ఫిబ్రవరి23:**
మితిమీరిన వేగం.. సీటు బెల్టు ధరించడంలో నిర్లక్ష్యం.. కారు ప్రమాద మరణాలకు ముఖ్య కారణం. పోలీసులు సీటు బెల్ట్ ధరించకుంటే ఫైన్ వేస్తామని హెచ్చరిస్తున్నా పాటించడం లేదు. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదంలో మరిణించిన వారి జాబితాలో చాలామందే ఉన్నారు. కారు ఉన్న ప్రతి ఒక్కరికీ సీటు బెల్ట్‌పై పక్కాగా అవగాహన ఉంటుంది. అయినా సరే.. సమయం అలా వస్తుందో ఏమో కానీ సీటు బెల్ట్ మాత్రం ధరించడం లేదు. ప్రమాదంలో ఎవరో ఒక ప్రముఖ వ్యక్తి మరణించినప్పుడల్లా సీటు బెల్ట్ ప్రాధాన్యం గురించి చర్చ జరుగుతూనే ఉంటోంది. తాజాగా ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో మరోసారి సీటు బెల్ట్ అంశం చర్చకు వస్తోంది. వాహనం దేన్నయినా ఢీ కొట్టినప్పుడు కారులోని వ్యక్తులు వేగంగా ముందుకు వెళ్తారు. ఆ సమయంలో వాళ్లు డ్యాష్ బోర్డునో.. వెనుక కూర్చున్నవారైతే ముందు సీట్ల మధ్య నుంచి వెళ్లి అద్దాన్ని వేగంగా గుద్దుకునే

మిగతా 2లో..





# కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

## బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదు

## విజయసంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి

**మంచిర్యాల,ఫిబ్రవరి23:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. కసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర లో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు.
ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా.. తెలంగాణకు లాభం లేదని.. గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌ను కూడా నమ్మొద్దని.. అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ (అనీనిణసఃబబ) కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్‌లో జాతీయ జెండా

మిగతా 2లో..

# మేడారం జాతరపై కేంద్రం వివక్ష

మొదటిపేజీ తరువాయి..

చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటి అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోకపోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు. మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేమంటూ కిషన్ రెడ్డి ఆదివాసీలను అవమానించొద్దన్నారు. సీఎం కేసీఆర్ మేడారం సందర్శించుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకున్నారు. భవిష్యత్తులో మీకూ అదే పరిస్థితి వస్తుందని కిషన్ రెడ్డికి చెబుతున్నానని అన్నారు. కేంద్రం ఉత్తర, దక్షిణ భారతం అంటూ వివక్ష చూపడం మంచిది కాదు. దక్షిణ భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మేడారం జాతరకు గుర్తింపు ఉందన్న విషయం మరువరాదన్నారు. సమ్మక్క సారలమ్మ నుంచి స్ఫూర్తి పొందాం. తండాలు, గూడేల్లోనూ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. ఆదివాసీల పక్షాన పోరాడి వారు నేలకొరిగారు. అందుకే వందల ఏళ్లయినా వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.

# సిద్దిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని నియమించించారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న వాణి ప్రసాద్ వాణి ... బాధ్యతలను వైజా రామయ్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్యతలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.

## మల్లు రవి సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం రేవంత్ రెడ్డికి మల్లురవి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తారా లేక ఆమోదించకుండానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా అనేది సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండనున్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బూస్టప్‌తో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. దీనిలో భాగంగానే జిల్లాలో బాగా పట్టున్న అభ్యర్థిని నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బరిలో నిలపాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే మల్లు రవి రాజీనామా చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వారం క్రితమే రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వంశీచంద్ పేరును ప్రకటించగా, నాగర్ కర్నూలుకు మల్లు రవి పేరు దాదాపు ఖరారు అయినట్లేనని భావిస్తున్నారు.

# కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

మొదటిపేజీ తరువాయి..

ంపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాన మంత్రి కాలేరని విమర్శించారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ని గెలిపిస్తేనే హామీలు అమలు చేస్తామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులెలా సమకూర్చుకుంటారో బయట పెట్టాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ఎన్నిక అవుతారని కిషన్ రెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 400లకు పైగా సీట్లను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు సైతం మోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

# సీటు బెల్టుల ధరించకపోవడం వల్లనే ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఆస్కారముంటుంది. ఇక వాహనం ఏమైనా పల్టీ కొట్టిందా.. ఏకంగా అద్దంలో నుంచి ముందుకు పడిపోవడం జరుగుతుంటుంది. లేదంటే డోర్ ఊడిపోయి ఒక్కసారిగా ఎగిరి బయట పడిపోతారు. అలా జరిగితే తీవ్ర గాయాలై వ్యక్తి మరణించే అవకాశం ఉంటుంది. సీటు బెల్ట్ ధరించినప్పుడు ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొట్టినా లేదంటే కారు పల్టీలు కొట్టినా పెద్దగా ఇబ్బంది ఉండదు. ముందుగా అద్దంలో నుంచి ముందుకు పడటమో లేదంటే డోర్ ఊడిపోయి ఎగిరి బయట పడటమో జరగదు. ఈ తరుణంలో సీటు బెల్ట్ వారిని రక్షిస్తుంది. సీటు బెల్ట్ పెట్టుకోవడం వల్ల ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ అవుతాయి. దీంతో ప్రమాదం నుంచి సులభంగా గ్రటెక్కవచ్చు. అత్యంత అరుదుగా మాత్రమే ఎయిర్ బ్యాగ్స్ సెన్సార్లు యాక్టివేట్ అయి, తెరుచుకోవడానికి 0.05 సెకన్ల సమయం పడుతుంది. ఇలా జరిగితే ఏమీ చెయ్యలేం. కానీ 99.95 శాతం మాత్రం సీటు బెల్ట్ పెట్టుకుంటే పక్కాగా బయటపడతాం. కొన్ని కార్లలో ముందు కూర్చున్న వారికి మాత్రమే సీటు బెల్ట్ ఉంటుంది. సాధారణంగా ఇప్పుడు కొత్తగా మార్కెట్‌లోకి వచ్చే కార్లలో అన్ని సీట్లకూ సీట్ బెల్ట్ ఉంటోంది. వాహనం ప్రమాదానికి గురైన వెంటనే కారులోని సెన్సర్లు యాక్టివేట్ అయిపోయి ఓ యాంగిల్‌ను ఏర్పరుచుకుంటాయి. ఇవి ఎయిర్‌బ్యాగ్ కంట్రోల్ యూనిట్‌కు సమాచారం అందిస్తాయి. వెంటనే బెలూన్ యాక్టివేట్ అయిపోయి తెరుచుకుంటుంది. ఇదంతా కేవలం సెకన్లలోనే జరిగిపోతుంది. ఒకవేళ సీటు బెల్ట్ పెట్టుకోలేదంటే ఈ ప్రక్రియ జరగడానికి ఆస్కారమే ఉండదు. వెరసి ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావు.. ఫలితం మరణమే కావొచ్చు.



# కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల దిగ్భ్రాంతి

## రాజకీయ నేతల,దళిత నేతల సంతాపం

మౌలాలి, ఫిబ్రవరి 23, (ప్రజాజ్యోతి): శుక్రవారం తెల్ల వారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన కంటో న్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాక రమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. చిన్న వయస్సులోనే ఆమె మృతి చెందడం తనను కలిచి వేసిందన్నారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న యువ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి దురదృష్ట కరమన్నారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

**రాజకీయ నేతల సంతాపం**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత హఠాన్మ రణంతో మల్కాజిగిరిలో విషాద ఛాయలు అలు ముకున్నాయి. ఆమె మరణ వార్త తెలియ డంతో రాజకీయాలక తీతంగా వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న మరణించిన ఏడాది వ్యవ ధిలోనే తను కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెంద డం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మల్కాజిగిరికి సమీపంలో ఉన్న కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే కావడంతో పాటు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా ఆమె తండ్రి జ్ఞాని. సాయన్న మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలకు అంద చేసిన సేవలను, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత నాలుగు రోజులు క్రితమే ఆమె తండ్రి సాయన్న వర్ధంతి కార్యక్రమం జరి గిందని, ఇంతలోనే తను కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకర మన్నారు. సాయన్న మరణానంతరం ఆయన రాజకీయ వారసురాలుగా రంగ ప్రవేశం చేసి, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత 17,169 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆమె మరణం పార్టీకి తీరని లోటు అని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆమె భౌతిక ఖాయాన్ని దర్శించుకొని కడసారి నివాళులర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మృతి తమందరికి ఎంతో బాధ కలిగించదని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నామని దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సంతాపం తెలిపిన వారి లో బీఆర్ఎస్ నాయ కులు భాగ్యానంద్ రావు, దుంబాల సత్తయ్య, రెడ్డి ఆదినారాయణ ముది రాజ్, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, తులసీ సురేష్ , శ్రీనివాస్ గౌడ్ , కేశెట్టి రాములు , ఎండి అలీ, సూర్యప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఎంజీకే నయూమ్ ఖాన్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, ధరణ్ కుమా ర్, షకీల్, షేక్ జాన్ బీ తదితరులు ఉన్నారు.



# ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవికి మల్లు రాజీనామా

- మీడియా సమావేశంలో వెల్లడి
- నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేస్తానని స్పష్టీకరణ



**జడ్చర్ల ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేసినట్లు పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి వెల్లడించారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకే ఎమ్మెల్యే ఎన్నికలలో పోటీ చేయలేదని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వచ్చాను. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలోనూ నా వంతు పాత్ర పోషించాను అని మల్లురవి తెలిపారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవి ఉంది కదా మల్లు కు టికెట్ ఎందుకు.. మాకు అవకాశం ఇవ్వండి అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసేందుకు నేను వారం రోజుల క్రితమే ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశానని మల్లు రవి చెప్పారు. తప్పనిసరిగా నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మీనాజ్ అశోక్ యాదవ్ నిత్యానందం కౌన్సిలర్ రాజు, రమేష్ బహదూర్, యాదయ్య, కాజాలిముద్దీన్, ఫాహాద్, ఖాజా, బాబా తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల విద్యావికాసంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్ర కీలకం

- మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం దాసర్ దొడ్డి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. తొలి మెట్టు కార్యక్రమం పర్యవేక్షణతో పాటు తరగతి గదిలోని పాఠ్యాంశ బోధన,పాఠశాల గ్రంథాలయం, మధ్యాహ్న భోజనం,విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృంద హాజరు పట్టిక తదితర అంశాలను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు అంది, విద్య వికాసం జరిగాలంటే పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటిదగ్గర తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి చదివించాలని అన్నారు. రాబోయే ఫార్మేటివ్ అసైన్మెంట్ టెస్ట్ - 4, మరియు అసైన్మెంట్ టెస్ట్-2 కు విద్యార్థులను ఇప్పటినుండే సంసిద్ధం చేయాలి అని, రోజు ఒక గంట గ్రంథాలయ పీరియడ్ ను ఏర్పాటు చేసి మంచి మంచి కథల పుస్తకాలను, జనరల్ నాలెడ్జ్ ఇతరత్రా ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచి చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్ తో పాటు తెలుగు భాష ఉపాధ్యాయులు ప్రహ్లాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విధుర్ కుమార్, రవీందర్ రెడ్డి, మారుతి, రామ్ కిరణ్, వరుణ్ కుమార్, ఉపాధ్యాయురాలు శ్రీమతి మహేశ్వరి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూముల పరిశీలన

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన (కడా) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి23:** మద్దూరు,కొత్తపల్లి మండలంలో ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ప్రభుత్వ భూమిని ఉపయోగించుకుంటామని కొడంగల్ ప్రత్యేక (కడా) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాయంలో 144 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేశారు .అనంతరం మద్దూరు, దొరేపల్లి, ఖాజిపుర్ గ్రామాల్లో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతి రెడ్డి,ఎంపిపి విజయ లక్ష్మి,పి ఏ సీ ఎస్ అధ్యక్షుడు నర్సింహులు,తహశీల్దార్ మహేష్ గౌడ్,అర్ ఐ శ్రీనివాస్ గౌడ్, విరేష్ గౌడ్,వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని 16 వాహనాలు వేలం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో గుర్తింపు లేని వాహనాలకు జరిగిన వేలంపాటలో మొత్తం 16 వాహనాలు అందులో 15 ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏసీఈ వాహనాము మొత్తం 16 వాహనాలను హైదరాబాద్ కు చెందిన ఎండి బషీర్ అనే వ్యక్తి వేలంపాటలో 1,10,000/- రూపాయలకు వేలంపాట ద్వారా దక్కించుకోవడం జరిగింది. ఇట్టి వాహనాలకు వేలం పాటలో వచ్చిన అమౌంట్ మొత్తాన్ని ప్రభుత్వ ట్రెజరీకి డిడి రూపంలో జమ చేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎంటిఓ ఆర్ఎస్ఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన లింగప్పకు ఘనంగా సన్మానం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలో గోల్డ్ మెడల్ రెండు చేతులు లేకున్నా మెడల్ సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు నేటి యువత లింగప్పని ఆదర్శంగా తీసుకోవాలి అని రెండు చేతులు లేకపోయినా పట్టుదలతోటి దృఢ సంకల్పంతో జాతీయ క్రీడల్లో 100 మీటర్స్ 400 మీటర్స్ పరుగు పందెంలో నారాయణపేట జిల్లా మాగనూరు మండలం కొల్పుర్ గ్రామానికి చెందిన వికలాంగుడు లింగప్ప గోల్డ్ మోడల్ సాధించి కన్న తల్లిదండ్రులతో పాటు తమ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చాడని కొల్పుర్ గ్రామ ప్రజలు లింగప్పను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ లింగం గౌడ్ మాట్లాడుతూ ఏదైనా సాధించాలని దృఢ సంకల్పం ఉంటే మనిషి ఏదైనా సాధించగలుగుతాడని అది లింగప్ప సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడని ఆయన అన్నారు. జాతీయస్థాయిలో బంగారు పతకాని సాధించినందుకు సంతోషకరంగా ఉందని ఇకపై లింగప్పకు ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది. పట్టుదలతో సాధించగలమనే తపన ఉన్న యువకులు ఎవరైనా ఉంటే వారికి కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం లింగప్పకు ముద్దు రాములు తనవంతుగా 1116 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నరసింహులు,దాసరి నాగప్ప తాయప్ప,వినోద్ కుమార్,గురు నరసింహులు, పోతుల రాములు,బాలప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

- జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**ఝరాసంగం, ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల కేంద్రంలో స్వచ్ భారత్ పితామహుడు,సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా 147వ జయంతి ని పురస్కరించుకుని కేతకి రజక సంగం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఝరాసంగం లోని ఎస్సి బాలుర వసతి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం సీనియర్ నాయకులు మాజీ బిసి కమిషన్ సభ్యుడు సి ఎచ్ దత్తు మాట్లాడుతూ శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంగం మండల నాయకులు శ్రీశైలం చి ఎచ్ రాజు బహుజన సంఘర్షణ సమితి నియోజకవర్గ ఇంచార్జి రాయికోటి నర్సిములు యూత్ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణి చిన్నది..ప్రమాదం పెద్దది..

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** చలికాలం పూర్తి వేసవి కాలం వచ్చేసింది చల్లటి గాలి కొరకు ఆరుబయట అరుగుల మీద కూర్చుందాం అంటే కొన్ని నిమిషాలు కూడా దోమల వల్ల కూర్చోలేక పోతున్నారు. ఈ దోమల వల్ల మలేరియా ,డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని మనందరికీ తెలుసు ప్రాణి చిన్నదే అయినా ప్రాణం పెద్దది కాబట్టి ప్రజలు రోగాల బారిన పడకముందే గ్రామాలలో దోమల మందు పిచికారి చేయించాలని దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

– జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**ఝరాసంగం, ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రంలో స్వచ్ భారత్ పితామహుడు,సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా 147వ జయంతి ని పురస్కరించుకుని కేతకి రజక సంగం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఝరాసంగం లోని ఎస్సి బాలుర వసతి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం సీనియర్ నాయకులు మాజీ బిసి కమిషన్ సభ్యుడు సి ఎచ్ దత్తు మాట్లాడుతూ శ్రీ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంగం మండల నాయకులు శ్రీశైలం చి ఎచ్ రాజు బహుజన సంఘర్షణ సమితి నియోజకవర్గ ఇంచార్జి రాయికోటి నర్సిములు యూత్ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగ శ్రీ శివపార్వతుల కళ్యాణం

– శ్రీ వీరప్ప గురుస్వామి, కొడకంచి గణేష్ గౌడ్ గురు స్వామి



**శివంపేట ప్రజాజ్యోతి:**కనుల పండుగ శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరిగింది,శివంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి అమ్మవారి దేవాలయం కి సమీపంలో గల శివాలయంలో శుక్రవారం ఉదయం నుండి శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా చేశారు,శ్రీ శివ పార్వతులు కళ్యాణ మహోత్సవం విరప్ప గురుస్వామి, కొడకాంచి గణేష్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అశేష భక్తజనం,శివ భక్తులు,ప్రజల మధ్యలో కనుల పండుగ జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ మంత్రురి రమేష్ గౌడ్,చెంది నారా గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,అశోక్ గౌడ్,నరేష్,మండల,గ్రామ నాయకులు, శివ స్వాములు,,,శివపార్వతుల కళ్యాణ్ తిలకించి ఆశీస్సులు పొందారు,

# ఎస్సీ కాలనీలో సిసిరోడ్డు ప్రారంభం



**చిన్నకోడూర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):**మండల పరిధి పెద్దకోడూర్ గ్రామంలో సిసి రోడ్డు ఎస్సీ కాలనీ నుండి పోచమ్మ దేవాలయం వరకు సిసి రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బట్టు లింగం మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో గ్రామంలోని సిసి రోడ్డు ప్రారంభించిన అని అన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అంబేద్కర్ సంఘం సభ్యులు మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కు గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# టిఏఏ డైరీ ఆవిష్కరణ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ట్రస్టెడ్ అడ్వకెట్స్ అసోసియేషన్ (టిఏఏ) 2024 డైరీని సిద్దిపేట సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో టి ఏ ఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్, న్యాయవాది వరుకోలు రాజలింగం ఆవిష్కరించారు. డైరీని న్యాయవాదులందరూ సద్వినియోగం చేస కోవాలన్నారు. రాబోయే రోజుల్లో టి ఏ ఏ న్యాయవాదులకు అవసరమైన మరిన్ని ఉత్తమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దోనె అశోక్, మల్యాల శేషు కుమార్ , బైరగొని వంశీకృష్ణ గౌడ్ వేణుగోపాల చారి, రమేశ్ చందూ మనోహర్ తదితరులు పాల్గొన్నరు.

# సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిని కలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :** మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రసన్న రాణి ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు సిద్దిపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోలన్ నరేష్ సిద్దిపేట పట్టణ య-ువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్. హబీబ్ లతీఫ్ గడ్డం సంతోష్ గౌడ్ చేపూరి సిద్ది రాములు గౌడ్ నజ్జు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు



**జగదేవపూర్ ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డిఆర్ డిఓ అడిషనల్ పిడి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈజీఎస్ 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని 29 గ్రామపంచాయతీలో రూ. 3. 90కోట్ల పనులు చేపట్టగా అట్టి పనులపై తనిఖీని చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఆయా గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను డీఆర్పీలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పూర్తి పనుల చెల్లింపులకు సంబంధించిన నివేదికలను తనిఖీ దృష్టికి తీసుకువచ్చి చదివి వినిపించారు. సామాజిక తనిఖీలో గ్రామాలలో జరిగిన పనుల్లో పొరపాట్లను అడిషనల్ పిడి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ పిడి బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ కి సంబంధించిన ఏడు రకాల రికార్డులతో పాటు, నర్సరీ, హరితహారం రికార్డులను తప్పనిసరిగా మె-యింటెనెన్స్ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పని దినాలు కల్పించాలని, చేసిన పనులకు కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల వివరాలను పని జరిగిన చోటనే ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టారు లలో నమోదు చేసే విధంగా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. జాబ్ కార్డులు లేని వారికి పనులు కల్పిస్తే అట్టి ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీలో వెల్లడైనా పొరపాటులను సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ విజిలెన్స్ అధికారి ప్రభాకర్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సంతోష్, ఎంపీ ఓ శ్రీనివాస్ వర్మ, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మునిగడప ఎంపిటిసి కిరణ్ గౌడ్, ఏపీవో రామలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన హుస్నాబాద్ పోలీస్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ (పాతకరీంనగర్ జిల్లా) లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ మేడారం జాతర విధుల కోసం వచ్చినటువంటి మొగిలి నాయక్ జంపన్న వాగు వద్ద విధులు నిర్వహిస్తున్నటువంటి సమయంలో వరంగల్ జిల్లాకు చెందిన 2 సంవత్సరాల బాలుడు తప్పిపోవడంతో ఆ బాలుడి యొక్క తల్లిదండ్రుల సమాచారాన్ని తెలుసుకొని నిమిషాల వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు చేర్చాడు. ఈ యొక్క సంఘటన చూసినటువంటి ప్రజలు పోలీసులపై నమ్మకం గౌరవంతో మొగులినాయక్ ను ప్రజలు అభినందించారు.



## గజ్వేల్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ముత్యాల నరసింహులు



**రాయపోల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** గజ్వేల్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీ గారిని ఘనంగా సన్మానించిన అభినందనలు తెలియజేయడం జరిగిందని బీసీఏ కులాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు అన్నారు. శుక్రవారం గజ్వేల్ ఏసీపి కార్యాలయంలో ఏసీపి బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గత 20 సంవత్సరాల క్రితం దౌల్తాబాద్ ఎస్సైగా ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా ఎదగడం చాలా సంతోషం అన్నారు. మునుముందు ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు తొగుట అనిల్ కుమార్, సూరంపల్లి దళిత నాయకులు శ్రీరాముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డిఏఓ శివ ప్రసాద్




ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : ఎరువుల దుకాణాల డీలర్లు బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్ సరిగ్గా నిర్వహించాలని, ఈపీఓ, గ్రౌండ్ బ్యాలెన్స్ తప్పనిసరిగా సమానంగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కుకునూర్ పల్లి, వెలికట్ట పిఎసిఎస్, కొండపాక, బంధారంలోని ఎరువు దుకాణాలను ఏవో ప్రియ దర్శిని తో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ షాపుకి నేమ్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని, స్టాక్ రిజిస్టర్ ఫారమ్-ఎన్ లోనే ఉండాలని ఆదేశించారు. అదే విధంగా కొండపాక మండలంలో వరి పైర్లు గంధక దుష్ప్రభావం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. వానాకాలం, యాసంగిలో పంట మార్పిడి చేయకుండా వరి సాగు చేయడం వలన వరిలో సల్ఫర్ దుష్ప్రభావాలు ఉంటాయని, దీనివలన 30 నుండి 50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవటం జరుగుతుందని తెలిపారు. అధిక నీటి ముంపు, తగిన రీతిలో పంట వేర్లకు గాలి అందకపోవడం, నేలలో రసాయన చర్యల వలన మార్పు చెందటం వంటివి ఈ పరిస్థితికి కారణమని తెలిపారు. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో సల్ఫర్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్స్ ఎరువులను అధికంగా వాడడం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ గాని అమ్మోనియం సల్ఫేట్ ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ సల్ఫేట్ దుష్ప్రభావానికి కారణమని తెలిపారు. కావున రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారి సలహాలు తీసుకొని తగిన జాగ్రత్తలు పాటించి పంటలు కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షాపుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పట్టణంలో పర్యటించారు. ఈ మేరకు పట్టణంలోని బస్ స్టాప్ లో మేడారం వెళ్ళే ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం జాతర విధులు నిర్వహిస్తున్న ఆర్టీసి ఉద్యోగులకు సిద్దరమేశ్వర రాజేశ్వర ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. బస్ స్టాప్ లో ఉన్న ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులతో అందుతున్న సౌకర్యాల పై అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఆటో డ్రైవర్ల తో మాట్లాడి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారి సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి హామీ ఇచ్చారు.

## రైతులపై కాల్పులు జరిపి.. రాజ్యం ఏలుతున్న బిజెపి మోడీ ప్రభుత్వం

- దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై కాల్పులు సిగ్గుచేటు
- తుపాకీ తూటాలకు బలైన రైతు కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి
- ఢిల్లీలో రైతుల కాల్పుల ఘటన తీరుపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్



హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత రెండు సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా రైతులు చేసిన ప్రజా ఆందోళనకు దిగివచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గత వారం రోజులుగా రైతులు ఆందోళన చేపట్టిన సందర్భంగా గురువారం నాడు రైతులపై విచక్షణ రహితంగా తుపాకులతో కాల్పులు జరిపి యువ రైతు శుభ కరణ్ సింగ్ ను పొట్టన పెట్టుకున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాల్పుల్లో పాల్గొన్న అధికారులపై రాష్ట్రపతి వెంటనే జోక్యం చేసుకొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతాంగానికి వ్యతిరేకమైన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేసి స్వామినాథన్ కమిషన్ సిఫారసు నివేదిక ప్రకారం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే రైతులతో చర్చలు జరిపించి రైతుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి రైతులకు గిట్టుబాటు ధరలు ప్రకటించాలని కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల మీద తుపాకులతో కాల్పులు జరిపిన ఘటనపై తీరుపై రాష్ట్రపతి వెంటనే స్పందించి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్రంగా న్యాయ విచారణ జరిపించి దోషులు ఎంతటి వారైనా సరే న్యాయ పరంగా దోషులను కఠినంగా శిక్షించాలని భారత రాష్ట్రపతిని కోరారు. గతంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులు ఆందోళన చేస్తున్న స్థలంలో బుల్డోజర్లు లారీలు టిప్పర్లతో రైతులపై బీభత్సం సృష్టించి పదుల సంఖ్యలో రైతుల మరణాలకు కారణం అయ్యారని, నాడు నేడు జరిగిన ఘటనలకు కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనని అన్నారు. ఢిల్లీలో బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులపై జరిగిన కాల్పులను దేశ ప్రజలు ప్రజాస్వామిక వాదులు, రైతులు, కూలీలు, విద్యార్థినీ,విద్యార్థులు యువతి, యువకులు, కార్మికులు, ముక్తా కంఠంతో తీవ్రంగా ఖండించాలని కోరారు.

## మొక్కులు చెల్లించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత





హుస్నాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని సమ్మక్క సారక్క గద్దెలను మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ అమ్మవార్ల కృపతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పున్న లావణ్య సది, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, పూజారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



రాయపోల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) జన్మదిన వేడుకలు అంటేనే అంగరంగ వైభవంగా విందులు వినోదాలతో ఎంతో ఆడంబరంగా జరుపుకునే నేటి రోజులలో తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్ష రాములు దంపతులు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్ష రాములు దంపతులు తమ పెద్ద కుమారుడు శ్రీఅన్విత్ జన్మదినం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న అరికెల కనకయ్య కుటుంబానికి రూ 5 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఆలనా పాలనా చూసే పెద్ద దిక్కు లేకుండా తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ధనవంతులు ఉన్నారని కానీ ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన అందరికీ ఉండదన్నారు. నేటితరం మనుషులలో స్వార్థం ఎక్కువైందని ఎంత సంపాదించిన సంతృప్తి చెందడం లేదన్నారు. మేము సంపాదించే సంపదనలో కొంత భాగం అనాథ పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు, అభాగ్యులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా చేపట్టడం జరిగిందన్నారు. జీవితంలో ఎన్ని ఆస్తులు, డబ్బులు సంపాదించిన కలగని సంతృప్తి పేదవారికి ఆపదలో ఉన్న వారితో ఆదుకొని సేవ చేస్తే వారి ముఖంలో కనిపించే చిరునవ్వు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందన్నారు. చాలామంది ఉత్సవాల పేరుతో అనవసర కార్యక్రమాలకు వేలకు వేలు డబ్బులు ఖర్చు చేశారని ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు ఉషనగళ్ళ శ్రీనివాస్, పోతరాజు కనక స్వామి మాజీ వార్డు సభ్యులు సంఘం నరేష్, గ్రామస్తులు వీరేష్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



నంగునూరు ప్రజాజ్యోతి : నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన రాళ్ల బండి మీనయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా శుక్రవారం మండల కాంగ్రెస్ కిసాన్ సేల్ అధ్యక్షుడు కొమ్మూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో నర్మేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు కిరణ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండోజు శ్యామ్, మంకాల కనకయ్య, నలుమాల వెంకటస్వామి, నలుమాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ

సిద్దిపేట(మిరుదొడ్డి)ప్రజాజ్యోతి: నేటి బాలలే రేపటి భావిభారత పౌరులుగా ఎదగాలని దళిత సామాజిక కార్యకర్త పెద్ద లింగన్న కిరణ్ అన్నారు లింగుపల్లి గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరానికి ఎదగాలన్నారు విద్యార్థులకు మంచి విద్యను అభ్యసించడానికి పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు .



# ఘనంగా నవల్గాలో గ్రామ దేవత వేడుకలు



**బషీరాబాద్ ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి):** బషీరాబాద్ మండలం నవల్గా గ్రామమంలో (ఊరెడమ్మ) గ్రామ దేవత ఉత్సవాలు శుక్ర వారం రోజు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో మహిళలు అమ్మవారికి బోనాలు ఊరేగింపుతో దేవాలయంకు చేరుకొని గుడి చుట్టూ తిరుగి అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యంతోపూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో పోతురాజు విన్యాసాలతో యువకులు కేరింతలతో సంతోషం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**ధారూర్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో శుక్రవారం నాడు ధారూర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజుగుప్తా నివాసంలో ఏర్పాటు చేసిన శివస్వాముల పూజ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు తదితురులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దిగ్భ్రాంతి



**నందిగామ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యురాలు లాస్య నందిత రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పిన్న వయసులో శాసనసభ్యురాలిగా ప్రజా మన్ననలతో ఎన్నికయిన ఆమె అర్ధాంతరంగా దివంగతులు కావడం బాధాకరం అన్నారు. ఆమె మరణం పట్ల ఆయన సంతాపం ప్రకటిస్తూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఐదు సంవత్సరాల లోపు

# చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

– చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి



**కీసర. ఫిబ్రవరి.23(ప్రజా జ్యోతి)** నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం పల్స్ పోలియో గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలు వేయడం ,4 నుండి 6 తేదీ వరకు ఇంటి ఇంటికీ వెళ్లి ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాలలో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా చిన్నారులకు వ్యాధి సోకకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్, వికాస్ నగర్ బస్తీ దవఖాన డాక్టర్ కుమార్ , రాంపల్లి బస్తి దావఖాన డాక్టర్ సింధుజ,మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్ , ఏఎన్ఎం రంగనాయకమ్మ , ఆశ వర్కర్లు , అంగన్వాడీ వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా స్టీల్ షాప్ ప్రారంభం

**నందిగామ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో హాజీ బాయ్ సిమెంట్ స్టీల్ దుకానాన్ని ఎమ్మేల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అదేవిధంగా మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పిల్లి శివకుమార్ కు రెండు లక్షల యాబై వేల రూపాయల %ూాజ% ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, గ్రామ అధ్యక్షులు అంబటి రాజు, కే లింగం, %ఎ% రాజు, మాలి బాయ్, కే లింగం, అంబటి రంజిత్, ఆర్ వెంకటేష్, జగన్, లతీఫ్, బబ్లు, షబ్బీర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# శిశు విహార్‌కు పసిపాప తరలింపు



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి** చేవెళ్ల మండలం బస్తేపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల సుజాత మల్లేష్ దంపతుల నాలుగవ కుమార్తెను విక్రయించడానికి ప్రయత్నించడంతో అంగన్వాడి టీచర్ సకాలంలో స్పందించి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సిడిపిఓ శోభారాణి సూపర్వైజర్ అనురాధ తో కలిసి బాలికల శిశు సంరక్షణ అధికారులకు సమాచారం అందించడంతో పాపం రక్షించారు. పాపను ఎందుకు అమ్ముతున్నారని తల్లిదండ్రులను ప్రశ్నించగా తమకు ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని నాలుగవ సంతానం కూడా పాప పుట్టిందని పాపను పోషించే స్తోమత లేకే పాపను అమ్ముతున్నామని తెలిపారు. అధికారులు పాపను అమ్మడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పాపను చైల్డ్ లైన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దేవేందర్ కు అప్పగించారు. వారు పాపను శిశు విహర్ కు తరలించారు.

# సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య

**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** ఆలూరు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోకిల గ్రామానికి చెందిన హర్యనాయక్ తండ్రి నంద్య నాయక్ వయసు 40 సంవత్సరాలు చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేసేవారు. శుక్రవారం అందాజ 2:30 నిమిషాలకు ఎల్లకొండ శ్రీనివాస్ సబ్ స్టేషన్ కి వెళ్ళగా హర్య నాయక్ రక్త మడుగులో పడి ఉన్నాడు జరిగిన విషయాన్ని చేవెళ్ల డివిజన్ ఏఈ మహమ్మద్ జానీ మహిముద్దిన్ కు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లి చూడగా హర్య నాయక్ తల పగిలి ఆ రక్తం మడుగులో ఉన్నాడు.ఏం జరిగిందో శ్రీనివాస్ ను అడగ 12:40 గంటల సమయంలో కొంతమంది నేపాల్ చెందిన వ్యక్తులు తనతో గొడవ పడుతున్నారని తనను అక్కడికి రమ్మన్నాడని తెలిపాడు కానీ గ్రామంలో జాతర ఉన్నందువలన 2:30 గంటలకు అక్కడికి వచ్చానని తెలిపాడు. అతడి దగ్గర ఉన్న ఫోను కోసం ఆఫీస్ ఫోన్ కోసం చూడగా అవి కనిపించలేదన్నారు. ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని స్థానిక ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపారు.



# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

– మండల కేంద్రంలో అన్ని పార్టీల మాదిగల ఆత్మీయ సమ్మేళనం

– భవన నిర్మాణ సాధన కమిటీ ఎన్నిక

– కమిటీ కన్వీనర్‌గా మాజీ సర్పంచ్ బోడ కృష్ణ



**యాచారం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల మాదిగల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఆ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ నాయకులు మాట్లాడుతూ మాదిగలంతా రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సంఘటితంగా ఐక్యం కావాలని రానున్న రోజుల్లో మాదిగలంతా శక్తిగా ఎదుగుతూనే హక్కుల సాధనలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలో మాదిగల అభివృద్ధి, సంక్షేమానికై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ సాధన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ గా మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, కో కన్వీనర్లుగా జోగు కృష్ణ, మొండిగౌరెల్లి తాజా మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, బోడ అబ్బయ్య, సిద్దాపురం శ్రీకాంత్, కాళ్ల జంగయ్య ఇతరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, మూలి మహేష్, బోడ ముత్యాలు, యాంజాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలోనే దేశం అభివృద్ధి చెందుతుంది

- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు
- దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మోడీ ప్రధాని అవ్వాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై బీజేపీ జెండా ఎగరాలి
- ఇబ్రహీంపట్నంలో బిజెపి విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభ





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం వుండదని ఇటీవల కేసీఆర్ పై వ్యతిరేకతతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటువేసి అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలు ఇప్పుడు ఆలోచనలో పడ్డారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళిధరరావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న భువనగిరి పార్లమెంటు విజయ సంకల్ప యాత్ర శుక్రవారం మంచాల, యాచారంలలో కొనసాగి సాయంత్రం ఇబ్రహీంపట్నం చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మురళీధర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగారంటీల పేరిట ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు నిధులు లేకపోవడంతో రేవంత్ రెడ్డికి సిఎం పదవి ముళ్ల కిరీటంలా మారిందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటే రూ. 1.50 వేల కోట్లు అవసరం వుండగా, కేవలం రాష్ట్ర బడ్జెట్లో 60 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో ఢిల్లీ నుంచి గల్లి వరకు కత్తిరించే విధానంతో మోసం జరగగా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందలేదని విమర్శిస్తూనే పదేళ్ల బిజెపి ప్రభుత్వంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పేద ప్రజలు అన్ని సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా పొందేలా లబ్ధిదారుల సౌలభ్యం కోసం బ్యాంకుల్లో 50 కోట్ల ఖాతాలు తెరిచిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. ఇదే తరహాలో బిజెపి ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని సరేంద్ర మోడీని ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిని చేసి దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశం, పట్నం అసెంబ్లీ కన్వీనర్ యాదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేయాలి

- నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంట బిక్షపతి
- ముదిరాజ్ ల నియోజకవర్గ స్థాయి సమావేశం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంట బిక్షపతి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. బిక్షపతి మాట్లాడుతూ ముదిరాజ్ ల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ముదిరాజులను బీసీ - డీ నుంచి బీసీ - ఏ కు మార్చాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలతో పాటు కీలక పదవుల్లో ముదిరాజ్ లకు అవకాశం కల్పించాలని ముదిరాజ్ లు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టిసారించాలని రాబోయే కీలక పదవుల్లో ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. అనంతరం ముదిరాజ్ ల నియోజకవర్గ పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కావలి నర్సింహ, ఉపాధ్యక్షులుగా రావుల యాదయ్య, కానమోని గణేష్, కోశాధికారిగా చింతకింది చక్రపాణి ఇతరులతోపాటు 25 మంది సభ్యులతో పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోగా ఐదు మంది సలహాదారుల్ని నియమించారు. ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# వైభవంగా బండల ఎల్లమ్మ జాతర మహోత్సవం



**కొడంగల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో స్వయంభుగా వెలసిన బండల ఎల్లమ్మ తల్లి మూడు రోజుల జాతర మహోత్సవంలో మొదటి రోజు శుక్రవారం ఆడపడుచులు, ముత్తైదు లు మేళ తాళాలతో ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు . అనంతరం షిడే కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మూడు రోజుల జాతర మహోత్సవం సందర్భంగా ఎటువంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టంగా భద్రత ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

### వైద్య ఆరోగ్య శాఖలో మెడికల్

## ఆఫీసర్లు, స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాంలో భాగంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన 54 ఖాళీలకు నియామకాలు చేపడుతున్నట్లు వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తెలిపారు. జిల్లాలో17 స్టాఫ్ నర్స్ పోస్టులు మెరిట్,రోస్టర్ విదానంలో బర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఒక స్టాఫ్ నర్స్ పోస్ట్ తో పాటు వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ పోస్టును మెరిట్ ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎమ్ ఎల్ హెచ్ పి) 25 ఖాళీలకు నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా డిస్టిక్ డేటా మేనేజర్ 2, డిస్టిక్ ఏపీడెమోలోజిస్ట్ 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ 1, ఇంటర్వెన్షనిస్ట్ కం స్పెషల్ ఎడ్యుకేటర్ 1, ఆప్టోమెట్రిస్ట్ 1, పీడియాట్రిషన్ 1, సైకాలజిస్ట్ 1, మెడికల్ ఆఫీసర్1, ఫార్మసిస్ట్1 లతో కలిపి 54 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 10:30 నుండి 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కల్వర్టుకు నూతన పైపులు వేయించిన కౌన్సిలర్..



**పరిగి, ఫిబ్రవరి 23: (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ పరిధిలోని 2 వార్డు కే బి ఎస్ కాలనీ ప్రవేశ మార్గంలో గల కల్వర్టులోని పైపులు పగిలిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో శుక్రవారం జెసిబి సహాయంతో నూతన పైపులు వేయించి వాహనాల రాకపోకలను కౌన్సిలర్ అర్చన రవికుమార్ పునరుద్ధరించారు. ఈ వార్డుకు సంబంధించి ఏ సమస్యలు వున్న సమాచారం అందిన తక్షణమే పరిష్కారం చేస్తున్న కౌన్సిలర్ కు కాలని వాసులు సంతోషము వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# మాజీ మంత్రి ఎసిఆర్ తనయుడు సాయి చరణ్

**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాజీ మంత్రి డాక్టర్. ఎ.చంద్రశేఖర్ కుమారుడు ఎ. సాయి చరణ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత 5సంవత్సరాలనుండి ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎట్టకేలకు భర్తీ చేశారు. 2018,సంవత్సరం నుండి జహీరాబాద్ ప్రాంత నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేసిన అప్పటి తెరాస ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని భర్తీచేయలేకపోయింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 2నెలల కాలంలోనే జహీరాబాద్ మార్కెట్ కమిటీ పదవికి అవకాశం కల్పించడంతో ఆ పదవి మాజీ మంత్రి డాక్టర్. ఆగం చంద్రశేఖర్ కుమారుడైన ఆగం సాయి చరణ్ ను వరించింది. శుక్రవారం జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియామక పత్రాన్ని అందుకున్నారు. రెండు మూడు రోజులలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

